www.suryaa.com cinema@suryaa.com

సినిమా ప్రత్యేక అనుబంధం

సూర్య చిత్ర

ENTERTAINMENT UNLIMITED

శుక్రవారం 15 జూలై 2022



# గ్రేట్ వారియర్

# గ్రేట్ వారియర్

యువ హీరో రామ్ ఈ మధ్యనే ఇస్మార్ట్ శంకర్ సినిమాతో సూపర్ హిట్ అందుకున్నాడు. తాజాగా ఇప్పుడు తమిళ్ డైరెక్టర్ రామ్ లింగు స్వామి దర్శకత్వంలో ది వారియర్ సినిమాతో బిజీగా ఉన్నాడు. భారీ అంచనాల మధ్య ఈ సినిమా జులై 14న థియేటర్లలో విడుదల కాబోతోంది. చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా మీడియాతో మాట్లాడుతూ ఈ సినిమాని ఒప్పుకునే ముందు 5-6 సినిమాలకు నో చెప్పినట్లు చెప్పుకొచ్చారు రామ్.

పవర్‌ఫుల్ ఐపీఎస్ ఆఫీసర్ పాత్రలో యువ కథానాయకుడు, ఉస్తాద్ రామ్ పోతినేని నటించిన సినిమా 'ది వారియర్'. తమిళ అగ్ర దర్శకుడు లింగుస్వామి దర్శకత్వం వహించారు. పవన్ కుమార్ సమర్పణలో శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పతాకంపై శ్రీనివాసా చిట్టూరి నిర్మించారు. రామ్ సరసన కృతిశెట్టి నటించారు. ఆది పినిశెట్టి విలన్ రోల్ చేశారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళ భాషల్లో జూలై 14న భారీ ఎత్తున సినిమా విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఆదివారం రాత్ర హైదరాబాద్లో ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఉస్తాద్ రామ్ మాట్లాడుతూ "ఈ సినిమా జర్నీ డిఫరెంట్‌గా స్టార్ట్ అయ్యింది. పోలీస్ కథ చేద్దామనుకున్నాను. ఐదు కథలు విన్నాను. అన్నీ ఒకేలా అనిపించి కొన్ని రోజులు పోలీస్ కథలు వద్దని, వినకూడదని అనుకున్న టైమ్లో లింగుస్వామి గారు హైదరాబాద్ వచ్చారు. ముందు పోలీస్ కథ అని చెప్పలేదు. వచ్చాక చెప్పారు. ఫార్మాలిటీ కోసం విందామని అనుకున్నాను. విన్న తర్వాత... పోలీస్ కథ చేస్తే, ఇటువంటి కథ చేయాలనిపించింది. కథలో ఎమోషన్ అంతలా ఆకట్టుకుంది. నేను స్క్రిప్ట్ విన్న తర్వాత ఎప్పుడూ ట్వీట్ చేయలేదు. ఫస్ట్ టైమ్ ఈ సినిమాకు ట్వీట్ చేశా. రియల్ లైఫ్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథ రాశానని ఆయన చెప్పారు. సత్య లాంటి పోలీస్ ఆఫీసర్లు చాలా మంది ఉన్నారు. జీవితంలో మన కంట్రోల్లో ఉన్న పనులు చేస్తాం. లేనివి దేవుడికి వదిలేస్తాం. జీవితంలో ఒకటి సాధించాలంటే ఎంత దూరమైనా వెళ్లొచ్చని పోలీసుల కథలు విన్న తర్వాత అనిపించింది. 'ది వారియర్' నాకు చాలా ఎమోషనల్ ఫిల్మ్. ఫస్ట్ టైమ్ ఒక నిస్సహాయ స్థితిలోకి వెళ్ళాను.

పోలీస్ రోల్ కోసం ప్రిపేర్ కావడానికి ఒక నెల టైమ్ ఉంది. వర్కవుట్స్ చేద్దామని జిమ్కు వెళ్ళా. రోజుకు రెండుసార్లు జిమ్ చేద్దామనుకుంటే స్పైనల్ కార్డ్ దగ్గర ఇంజురీ అయ్యింది. మూడు నెలలైనా తగ్గలేదు. డాక్టర్ దగ్గరకు వెళ్ళా. వెయిట్స్ లిఫ్ట్ చేయొచ్చా? జిమ్కు వెళ్ళొచ్చా? అంటే... వన్ కిలోతో చేయొచ్చని చెప్పారు. అలా అయితే కష్టమని చెప్పా. అప్పుడు 'మీకు సినిమా ఇంపార్టెంట్ ఆ? లైఫ్ ఇంపార్టెంట్ ఆ?' అని డాక్టర్ ప్రశ్నించారు. సినిమానే లైఫ్ అనుకునేవాళ్ళకు అది అవుటాఫ్ సిలబస్ క్వశ్చన్లా అనిపిస్తుంది. ఇంటికి వచ్చేశా. చాలా రోజుల తర్వాత ట్విట్టర్ ఓపెన్ చేశా. అప్పుడు అభిమానులు పంపిన సందేశాలు ఒక్కొక్కటీ చదివా. నేను అప్పటివరకూ సాంగ్స్, ఫైట్స్ ఎలా చేయాలని ఆలోచించా. 'అన్నా... నువ్వేం చేయకు. ఈ సినిమాకు మేం ఏమీ ఆశించడం లేదు' అని ఫ్యాన్స్ మెసేజ్ చేశారు. 'ఇదీ అన్ కండిషనల్ లవ్' అని అప్పుడు అనిపించింది. అభిమానులు లేకపోతే నేను లేనని ఆ రోజు అర్థమైంది. థాంక్యూ సో మచ్. నా బాడీలోని ప్రతి ఇంచ్ లో ఎనర్జీ మీ వల్లే వచ్చింది. ఈ సినిమా నాకు చాలా నేర్పింది. స్క్రీన్ మీద సాంగ్స్, ట్రైలర్స్ చూస్తుంటే అభిమానులే గుర్తొచ్చారు. అనంతపురంలో ట్రైలర్ లాంచ్ విడుదల కార్యక్రమానికి వచ్చిన అభిమానులు చాలా మందికి దెబ్బలు తగిలాయని విన్నాను. చాలా జాగ్రత్తగా ఇంటికి వెళ్ళండి. నేను మీకు ఎంతో... మీరు కూడా నాకు అంతే అని గుర్తు పెట్టుకోండి. 'ది వారియర్' జూలై 14న రిలీజ్ అవుతోంది. థియేటర్లలో కలుద్దాం. ఈ సినిమాకు పని చేసిన ప్రతి ఒక్కరికీ థాంక్స్. మన సినిమా పనుల్లో ఉండి దేవిశ్రీ ప్రసాద్ రాలేకపోయారు. డీఎస్పీ... వుయ్ మిస్ యు" అని అన్నారు.

ఇంతకుముందు 5 - 6 పోలీస్ స్టోరీలు విన్నాను. కానీ అవేవీ నాకు నచ్చలేదు. కానీ లింగుస్వామి నెరేషన్ చాలా బాగా నచ్చింది. కథలోని ఎమోషన్స్ కి చాలా బాగా కనెక్ట్ అయ్యి వెంటనే ఒకే చెప్పేసాను అని అన్నారు రామ్. అంతేకాకుండా



కేవలం నెరేషన్ విన్నకే చాలా ఎక్సైట్ అయిన ప్రాజెక్ట్ ఇదే అని అన్నారు రామ్. ఇక సినిమా షూటింగ్ సమయంలో తన వెన్నెముకకి దెబ్బ తగిలిందని, ఆ సమయంలో తన అభిమానులు తనపై చూపించిన ప్రేమ తాను ఎప్పటికీ మర్చిపోలేనని ట్విట్టర్లో అభిమానుల కామెంట్లు చదువుతూ చాలా ఎమోషనల్ అయ్యే వాడిని చెప్పిన రామ్ తన అభిమానులందరికీ కృతజ్ఞతలు చెప్పారు. రామ్ గురించి మాట్లాడుతూ లింగస్వామి కూడా ప్రశంసల వర్షం కురిపించారు. అన్ని కుదిరితే రామ్ తో మరొక పది సినిమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు లింగస్వామి. వారసులకైనా వరుస ఫ్లాపులు పడితే కెరీర్ కష్టమే.. అయితే ఇప్పుడు యంగ్ హీరోలు మాత్రం కొత్త కొత్త కథలను, స్టార్ దర్శకులను నమ్ముకుంటున్నారు. ఇప్పుడు ఇదే ఫార్ములాను ఫాలో అవుతున్నాడు కుర్ర హీరో రామ్ చాలా కాలం తర్వాత ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ రుచిచూశాడు రామ్ పోతినేని. వరస ఫలవులతో సంతమతం అవుతున్న ఈ యంగ్ హీరోను ఆదుకున్నారు డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్. పూరి ఇచ్చిన బూస్ట్ తో రెడ్ అనే సినిమా చేశాడు రామ్. కానీ ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దాంతో చిన్న గ్యాప్ తీసుకున్న రామ్ ఇప్పుడు రెండు సినిమాలతో ప్రేక్షకులను అలరించడానికి రెడీ అవుతున్నాడు. వీటిలో లింగు స్వామి డైరెక్షన్ లో వస్తున్న వారియర్ ఒకటి మరొకటి బోయపాటి శ్రీను సినిమా..

ఇప్పుడు ఈ యంగ్ హీరో ఆశలన్నీ ఈ ఇద్దరు దర్శకుల పైనే. పూరి ఇస్మార్ట్ శంకర్ ఇచ్చినా .. నెక్ట్స వచ్చిన రెడ్ సినిమా దెబ్బకొట్టడంతో రామ్ కు మళ్లీ ఫ్లాపులు క్యూ కడతాయా అని టెన్షన్ పడుతున్నారు అభిమానులు. ఇక పందెం కోడి , ఆవారా, పందెం కోడి 2 సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయ్యాడు ఈ యాక్షన్ డైరెక్టర్. ఇప్పుడు రామ్ తో సినిమా చేస్తున్నాడనే



అనౌన్స్ మెంట్ వచ్చిన దగ్గర నుంచి అందరిలోనూ ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన టీజర్, పోస్టర్స్, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అలాగే నెక్ట్స సినిమా బోయపాటితో చేస్తున్నాడు రామ్. ఇటీవలే అఖండలంతో సంచలన విజయాన్ని అందుకున్న బోయపాటి రామ్ కోసం ఓ పవర్ ఫుల్ స్టోరీ రాసుకొని రెడీగా ఉన్నాడు. అఖండ హిట్ అవ్వడంతో ఇప్పుడు ఈ సినిమా పై భారీ అంచనాలు క్రియేట్ అయ్యాయి. లింగు స్వామి , బోయపాటి సినిమాలు హిట్ అయితే రామ్ స్టార్ హీరోల సరసన చేరిపోతాడు. మరి ఈ యంగ్ హీరో ఆశలను ఈ ఇద్దరు దర్శకులు నిలబెడతారేమో చూడాలి.



ఎనర్జిటిక్ హీరో రామ్ ప్రస్తుతం ఫుల్ జోష్ లో సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నాడు. ఇస్మార్ట్ శంకర్ సినిమాతో తిరిగి ఫామ్ లోకి వచ్చాడు ఈ యంగ్ హీరో. డైనమిక్ డైరెక్టర్ పూరిజగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమా సూపర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమా తర్వాత తిరుమల కిషోర్ దర్శకత్వంలో రెడ్ అనే సినిమా చేశాడు. ఈ సినిమా పర్లేదు అనిపించుకుంది. ఈ సినిమా తర్వాత ఇప్పుడు మరో పవర్ ఫుల్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. తమిళ్ దర్శకుడు లింగు స్వామి డైరెక్షన్ లో తెరకెక్కుతోన్న ఈ సినిమాలో రామ్ పోలీస్ ఆఫీసర్ గా ;కనిపించనున్నాడు. రామ్ సరసన లేటెస్ట్ సెన్సేషన్ కృతిశెట్టి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఇప్పటికే ఈ సినిమానుంచి విడుదలైన టీజర్. పాటలు, పోస్టర్లు ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి. ఈ సినిమా తర్వాత రామ్ బోయపాటి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే.

తాజాగా ఈ సినిమాకు సంబందించిన ఓ ఇంట్రస్టింగ్ వార్త ఫిలిం సర్కిల్స్ లో తెగ చెక్కర్లు కొడుతోంది. ఈ సినిమాలో రామ్ నట సింహం నందమూరి బాలకృష్ణ అభిమానిగా కనిపించనున్నాడట. సినిమా కథ ప్రకారం ఒక ఎపిసోడ్ లో రామ్ బాలయ్య అభిమానిగా కనిపిస్తాడని అంటున్నారు. బాలయ్య , బోయపాటికి ఉన్న స్నేహం గురించి తెలిసిందే. ఆ ప్రేమతోనే తన సినిమాలో హీరోను బాలయ్య అభిమానిగా చూపించనున్నాడట. ఒక ఎపిసోడ్ మొత్తంలో జై బాలయ్య ట్యాగ్ ను హైలెట్ చేస్తాడని టాక్. అలాగే బాలయ్య సినిమాలోని ఒక రిఫరెన్స్ కూడా ఈ సినిమాలో వాడనున్నారట. ఈ సినిమాలో రామ్ సరసన బాలీవుడ్ బ్యూటీ నటించే అవకాశం ఉందని తెలుస్తోంది. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాలంటే మరికొద్ది రోజులు ఆగాల్సిందే.

# స్వరబ్రహ్మ కేవీ మహదేవన్

**తెలుగు సంగీతంలో స్వరబ్రహ్మ. జాతీయ స్థాయిలో సంగీత దర్శకునికి కూడా బహుమతి ఇవ్వాలని కేంద్రప్రభుత్వం నిర్ణయించి తొలి బహుమతి అందజేసింది అతనికే. సంగీత దర్శకునిగా యెంత గొప్పవారో.. వ్యక్తిగా అంతకు మించిన మానవతావాది. రాసిన సాహిత్యానికి అత్యంత వేగంగా స్వరాలు కట్టి హిట్ చేసిన సంగీత సౌజన్యమూర్తి. ఇన్ని భూషణాలను మూటకట్టుకొని భుజాన మోసిన ఆ సంగీత నిధి.. అందరిచే మామా అని పిలిపించుకున్న వ్యక్తి కే.వీ. మహదేవన్. ఆ మహనీయుని జ్ఞాపకాలను గుర్తుచేసుకుందాం.**

మహదేవన్ అసలుపేరు కృష్ణన్ కోయిల్ వెంకటాచలం భాగవతార్ మహదేవన్. 1918 మార్చి 14న..కేరళ సరిహద్దులో వుండే కృష్ణన్ కోయిల్ అనే ప్రాంతంలో పుట్టారు. అతని తల్లిదండ్రులు తమిళ అయ్యర్ కుటుంబానికి చెందినవారు. తల్లి లక్ష్మి అమ్మాళ్, తండ్రి వెంకటాచలం భాగవతార్ అయ్యర్. తండ్రి గోటువాద్య నిపుణుడు. మహదేవన్ తాతగారు తిరువాన్కూర్ రాజాస్థానంలో సంగీత విద్వాంసునిగా వుండేవారు. మహదేవన్కు ముందే వారింట్లో సంగీతం ఓలలాడేది. చిన్నతనంలో ఆయన నాదస్వర సంగీతాన్ని ప్రేమించారు. అతని ఇష్టాన్ని గమనించిన తండ్రి విద్వాన్ రాజారత్నం పిళ్ళై వద్ద శిష్యరికం చేయించి నాదస్వర ప్రవీణునిగా తీర్చిదిద్దారు. తరవాత బూదంపాడి అరుణాచల కవిరాయర్ వద్ద శాస్త్రీయ సంగీతంలో శిక్షణ తీసుకున్నారు. చిన్నతనంలోనే శాస్త్రీయ సంగీత కచేరీలు చేశారు. నాటకాల మీద ఆసక్తితో కొన్ని నాటకాల్లో కూడా నటించారు. ఏడవ తరగతితోనే చదువుకు స్వస్తి చెప్పారు. పన్నెండేళ్ళ వయసులో తమిళ చిత్రనిర్మాత టి.వి. చారి అనే నిర్మాత మహదేవన్ను వెదుక్కుంటూ కృష్ణన్ కోవిల్ గ్రామానికి వచ్చారు. మాతృభూమి అనే సినిమా తీయబోతూ అందులో మహదేవన్ చేత ఒక పాత్రలో నటించమని అడిగడానికి వచ్చినట్టు చెప్పారు. అలా మహదేవన్ మకాం మద్రాసుకు మారింది. అయితే ఆయనకు అవకాశం వచ్చిన తొలి సినిమా మాతృభూమి అర్ధాంతరంగా ఆగిపోయింది. దాంతో నీరసపడిన మహదేవన్ బాల గాంధర్వ గానసభలో సభ్యునిగా చేరారు. వారు ప్రదర్శించే నాటకాల్లో అప్పుడప్పుడు ఆడవేషాలు కూడా వేయాల్సివస్తుందని ముందుగానే చెప్పడం వల్ల.. ఆ షరతుకు మహదేవన్ సరే అన్నారు. అలా ఆ సంస్థ తరఫున నాటకాల్లో పాల్గొంటూ రెండేళ్ళు గడిపారు.

తొలి అవకాశంలోనే మెప్పించారు..ఓ వైపు నాటకాల్లో రాణిస్తున్నా.. సినిమాల్లో నటించాలనే ఆశ మాత్రం అడుగంటలేదు. ఒకసారి అప్రయత్నంగానే తిరుమంగై ఆళ్వార్ అనే సినిమాలో జూనియర్ ఆర్టిస్టుగా పనిచేసే అవకాశం వచ్చింది. నెలజీతం పదిహేను రూపాయలు. ఆ చిత్ర నిర్మాణానంతరం మరలా నిరుద్యోగం వెక్కిరించింది. ఒక హోటల్లో సర్వర్ ఉద్యోగం చేశారు. ఆ తర్వాత నౌకరు ఉద్యోగం కూడా చేశారు. తిరుమంగై ఆళ్వార్ చిత్రంలో పని చేసినప్పుడు పరిచయమైన కొళత్తుమణి మహదేవన్కు సంగీత దర్శకత్వ శాఖలో ప్రయత్నిస్తే.. రాణిస్తావని సలహా ఇచ్చాడు. ఆ కొళత్తుమణికి సంగీత దర్శకుడు ఎస్.వి. వెంకట్రామన్ బాగా పరిచయం. ఆయనను ఒప్పించి మహదేవన్ను సహాయకునిగా చేర్చాడు. వెంకట్రామన్ వద్ద టి.ఎ.కల్యాణం అనే వ్యక్తి అప్పటికే సహాయకుడిగా చేస్తున్నారు. అతనికి మహదేవన్ మీద వాత్సల్యం కలిగింది. అప్పట్లో మోడరన్ థియేటర్స్ వారు సేలంలో వున్న సొంత స్టూడియోలో సినిమాలు నిర్మిస్తూ వుండేవారు. వారు మనోన్మణి (1942) అనే సినిమా నిర్మిస్తూ టి.ఎ. కల్యాణంను సంగీతదర్శకునిగా నియమించారు. కల్యాణంతోబాటు మహదేవన్ కూడా ఆ చిత్రానికి సహకార సంగీత దర్శకునిగా పనిచేశారు. దర్బారి కన్నడరాగంలో మహదేవన్ మోహనాంగ వదని అనే పాటను స్వరపరచారు. ప్రముఖ తమిళ గాయకుడు పి.యు.చిన్నప్ప ఆ పాటను ఆలపించారు. మహదేవన్కు ఆ పాట మంచి పేరు తెచ్చిపెట్టింది.

దేవదాసితో సంగీత దర్శకునిగా..

మహదేవన్కు సంగీతం మీదవున్న పట్టు చూసి సుకుమార్ పిక్చర్స్ అనే చిత్ర నిర్మాణ సంస్థ దేవదాసి (1948) చిత్రానికి సంగీత దర్శకత్వం నిర్వహించే అవకాశాన్ని కల్పించింది. హాలీవుడ్లో శిక్షణ పొందిన మాణిక్లాల్ టాండన్, టి.వి.సుందరం దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో బాలసుబ్రహ్మణ్యం, అంగముత్తు ముఖ్య పాత్రల్లో నటించారు. అనటోల్ అనే ఫ్రెంచ్ రచయిత రాసిన తాయిస్ అనే ఫ్రెంచ్ ఒపేరా నాటకం ఈ సినిమాకు ఆధారం. ఇదే నాటకం ఆధారంగా 1941లో బెంగాలి సమర్పకుడు చిత్రలేఖ పేరుతో సినిమా నిర్మించారు. ఈ తమిళ సినిమా నిర్మాణానికి ఏకంగా మూడేళ్ళు పట్టింది. సినిమా ఆడడం కష్టమని భావించి కృష్ణన్, మధురంతో ప్రత్యేకంగా ఒక కామెడీ ట్రాక్ ను జతచేసి సినిమా విడుదల చేశారు. ఇందులో పాటలన్నీ సుందరి తంబి చేత పాడించారు. అయితే సినిమా ఆశించినంత గొప్పగా ఆడలేదు. మహదేవన్ స్వరపరచిన పాటలు కూడా మరుగున పడిపోయాయి. దేవదాసి పరాజయంతో మహదేవన్కు అవకాశాలు రాలేదు. నిర్ణయం మార్చుకొని ఆయన సంగీత శాఖ నుంచి నటన వైపు వెళ్దామని ప్రయత్నించారు. సంగీతంతో మాయ చేశారు.. రోజూవారి జీవితం కొనసాగడం కోసం.. గ్రామఫోన్ కంపెనీలో పాటలు పాడుతూ, కొన్ని పాటలకు స్వరాలు కూర్చుతూ రెండేళ్ళు పనిచేశారు. ఆ గ్రామఫోన్ కంపెనీలో పనిచేసేటప్పుడే ఎం.ఎస్.సుబ్బలక్ష్మి, డి.కె. పట్టమ్మాళ్, కె.బి. సుందరం, దండపాణి, దేశిగర్ వంటి నిష్ణాతుల గాత్రాలను రికార్డులలో నిక్షిప్తం చేసే అవకాశం కలిగింది. ఆర్.పద్మనాభన్ అనే దర్శక నిర్మాత మహదేవన్ ప్రతిభను గమనించి తన నిర్మాణ సారథ్యంలో వచ్చిన కుమారి(1952) చిత్రానికి సంగీతం సమకూర్చే అవకాశాన్ని కల్పించారు. అందులో ఎం.జీ.రామచంద్రన్, జూనియర్ శ్రీరంజని ముఖ్యపాత్రలు పోషించారు. చిత్ర విజయానంతరం ఈ సినిమాను ఆర్. పద్మనాభన్ రాజేశ్వరి (1952) పేరుతో సమాంతరంగా తెలుగులో నిర్మించారు. మంత్రవాది శ్రీరామమూర్తి, శ్రీరంజని, గోవిందరాజుల సుబ్బారావు, రేలంగి ముఖ్య తారాగణం కాగా సంగీతాన్ని ఓగిరాల రామచంద్రరావు సమకూర్చారు. తమిళ చిత్రంలో మహదేవన్ స్వరపరచిన పాటలనే రామచంద్రరావు యధాతథంగా వాడుకున్నారు. ఓహో వున్నమ రేయీ ఏమోయి మామా జాబిలి మామా, జై పతాక నిల్పరా సోదరా, ఆడదానికి తోడు మగాడొక్కడుండాలి, ఆహా ఈ లతాంగి ప్రేమ, మనోవిహారీ మరులుగొల్పు ఈ మలయపవనమే హాయీ, చూడు చూడు నాలో సిగ్గు నీకై తొంగి చూసెనోయి, షోకైన టంకు టమా తిల్లానత్తా ధిమిధిమితా వంటి పాటలు తెలుగులో బాగా పాపులర్ అయ్యాయి. తెలుగు ప్రేక్షకులకు మహదేవన్ మంచి సంగీత దర్శకుడిగా పరిచయమయ్యారు. మహదేవన్కు అదే సమయంలో పుహళేంది పరిచయమయ్యారు. ఏ ముహూర్తంలో పుహళేంది పరిచయమయ్యారో.. మహదేవన్తో చివరిదాకా అంటిపెట్టుకుని సహాయకుడిగా ఉండిపోయారు. తెలుగు ప్రజల గుండెలు కొల్లగొట్టారు..1955లో ఎం.ఎ. వేణు తమిళంలో టౌన్బస్ సినిమా నిర్మించారు. అందులో అంజలీదేవి, స్టేజి నటుడు కన్నప్ప ముఖ్యతారాగణం. కోయంబత్తూరులో నిర్మించిన ఈ బాక్సాఫీస్ సినిమాకు మహదేవన్ అద్భుత సంగీతం సమకూర్చారు. ముఖ్యంగా సంగీత సౌలభ్యంతోనే ఈ చిత్రం కమర్షియల్గా హిట్ సాధించింది. ఇదే చిత్రాన్ని 1957లో జైరాం ప్రొడక్షన్స్ వారు తెలుగులోకి డబ్ చేసి విడుదల చేయగా.. అద్భుతంగా ఆడింది. తెలుగులో బైరాగి చౌదరి మాటలు, పాటలు సమకూర్చగా మహదేవన్ సంగీతం ఇచ్చారు. చిన్ని పిచ్చుకా, చిన్ని పిచ్చుకా జాడ తెలపవే, లేడీ లేడీ డార్లింగ్ లేడీ నువ్ నా జోడీ, లేత వలపురా సదా నిన్ను పిలుతురా (నాట్యగీతం), వృథా జీవితమ్మికేలా వ్యధాపూరితమ్ము (నేపథ్యగీతం), పాడాయే బ్రతుకు బీడాయే ప్రేమా పాటలు తెలుగులో కూడా పాపులర్ అయ్యాయి.

దొంగలున్నారు జాగ్రత్తతో తెలుగులో ప్రవేశం..1958లో మహదేవన్కు తెలుగులో స్ట్రెయిట్ సినిమాకు సంగీతం సమకూర్చే అవకాశం వచ్చింది. ప్రతిభా సంస్థ బ్యానర్ మీద ఘంటసాల బలరామయ్య కుమారుడు కృష్ణమూర్తి సమర్పణలో నిర్మించిన దొంగలున్నారు జాగ్రత్త సినిమాకు మహదేవన్ సంగీతం సమకూర్చారు. సీనియర్ సంగీత దర్శకుడు భీమవరపు నరసింహారావు దర్శకుడు కాగా జగ్గయ్య, జి.వరలక్ష్మి, సిఎస్సార్, రాజనాల, గుమ్మడి, రమణారెడ్డి, గిరిజ, హేమలత ప్రధాన పాత్రలు పోషించారు. వలపే పులకింత సరసాలే గిలిగింత, అలాచూస్తావేమయ్యో ఓరచూపు చూచితే పూరికే పోదయ్యో, కాళ్ళ కాదు కళా కాదు కన్నెపిల్ల బాసలు, చమురుంటేనే దీపాలు ఈ నిజమంటేనే కోపాలూ, వినరా నాన్నా, కనరా చిన్నా, ఏమనేనోయి ఆమని రేయీ, ఎరుకలసాని తదితరపాటలు ఆరోజుల్లో ప్రేక్షకాదరణ పొందాయి. అదే సంవత్సరం అరుణ ఫిలిమ్స్ వారు ఆర్.కృష్ణస్వామి దర్శకత్వంలో బొమ్మల పెళ్లి చిత్రాన్ని నిర్మించారు. శివాజీ గణేషన్, నాగయ్య, ఎస్వీ రంగారావు, రమణారెడ్డి, జమున, శాంతకుమారి, సూర్యకాంతం ముఖ్యతారాగణంగా నటించిన ఈ చిత్రానికి మహదేవన్ సంగీతదర్శకత్వం వహించారు. పుహళేంది పేరును మహదేవన్ పేరు కింద తొలిసారి వేశారు. ఈ సంప్రదాయాన్ని చివరి దాకా మహదేవన్ కొనసాగించడం విశేషం. ఈ సినిమాలోని పాటలు బాగా జనంలోకి వెళ్ళాయి. 1958లోనే సేలం స్టూడియో వారు ఎం.ఎ.వి. పిక్చర్స్ సంస్థ పేరిట ముందడుగు సినిమా నిర్మించారు. కృష్ణారావు దర్శకత్వం వహిం చిన ఈ చిత్రంలో జగ్గయ్య, జానకి, ఆర్. నాగేశ్వరరావు, గిరిజ నటించారు. కోడెకారు చిన్నవాడా వాడిపోని వన్నెకాడా కోటలోన పాగా వేశావా చల్ నవ్వుల రంగా.. మాటతోనే మనసు దోచావ పాట బాగా హిట్టయింది. అందులో చింతపూల రైక పదాన్ని ఆత్రేయ వాడడంతో ఆ పేరుతో రవికల గుడ్డలు మార్కెట్లోకి వచ్చాయి. అప్పన్నా తన్నామన్నా, మారోరి భైరాన్నా పాట మరొక ఆరోజుల్లో సూపర్ హిట్టు. బాబూ మూవీస్ తో మామగా...1962లో దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు తన స్నేహితులతో కలిసి బాబూ మూవీస్ పేరిట చిత్ర నిర్మాణ సంస్థ నెలకొల్పి తొలి ప్రయత్నంగా మోడరన్ థియేటర్స్ వారు నిర్మించిన కుముదం సినిమాను మార్పుచేర్పులతో మంచిమనసులు పేరుతో తెరకెక్కించారు. అక్కినేని, సావిత్రి, రంగారావు, జానకి, వాసంతి, సూర్యకాంతం, నాగభూషణం, గుమ్మడి నటించిన ఈ చిత్రానికి మహదేవన్ సంగీతం సమకూర్చారు. ఈ సినిమాతో మొదలుపెట్టి బాబూ మూవీస్ నిర్మించిన అన్ని చిత్రాలకూ మహాదేవనే సంగీత దర్శకత్వం వహించారు. కుముదం చిత్రానికి మహాదేవన్ సమకూర్చిన సంగీతం తమిళనాట మారుమోగిపోతుంటే, తెలుగులో కూడా దాదావు అవే బాణీలను మంచిమనసులు చిత్రానికి వాడుకున్నారు. సినిమా విడుదలయ్యాక ఎక్కడ విన్నా మంచిమనసులు చిత్రంలో పాటలే. ముఖ్యంగా మామా మామా మామా పట్టుకుంటే కందిపోవు పండువంటి చిన్నదుంటె చుట్టుచుట్టు తిరుగుతారు మరియాదా, తాళి కట్టకుండ ముట్టుకుంటే తప్పుకాదా పాట సూపర్ హిట్టయింది. దాంతో తెలుగు సినీ పరిశ్రమలోని వారు మహదేవన్ని మామాఅని పిలవడం మొదలుపెట్టారు. మహదేవన్కు మంచిమనసులు కేవలం ఏడవ చిత్రమే. ఈ చిత్రంతోనే తెలుగు చలనచిత్ర సీమలో మహదేవన్ అధ్యాయం మొదలైంది. 1967లో కేంద్రప్రభుత్వం ఉత్తమ సంగీత దర్శకుడు బహుమతి ప్రవేశపెట్టినప్పుడు కందన్ కరుణై చిత్రానికి తొలి బహుమతి అందుకున్నది మహదేవనే. తరవాత 1980లో శంకరాభరణం చిత్రానికి జాతీయ బహుమతి లభించింది. సుమారు ఆరువందల ఎనభై చిత్రాలకు సంగీతం సమకూర్చిన మహదేవన్ జూన్ 21, 2001న ఈ చిత్రజగత్తును వీడి వెళ్లారు.



బాబూ మూవీస్ తో మామగా...1962లో దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు తన స్నేహితులతో కలిసి బాబూ మూవీస్ పేరిట చిత్ర నిర్మాణ సంస్థ నెలకొల్పి తొలి ప్రయత్నంగా మోడరన్ థియేటర్స్ వారు నిర్మించిన కుముదం సినిమాను మార్పుచేర్పులతో మంచిమనసులు పేరుతో తెరకెక్కించారు. అక్కినేని, సావిత్రి, రంగారావు, జానకి, వాసంతి, సూర్యకాంతం, నాగభూషణం, గుమ్మడి నటించిన ఈ చిత్రానికి మహదేవన్ సంగీతం సమకూర్చారు. ఈ సినిమాతో మొదలుపెట్టి బాబూ మూవీస్ నిర్మించిన అన్ని చిత్రాలకూ మహాదేవనే సంగీత దర్శకత్వం వహించారు. కుముదం చిత్రానికి మహాదేవన్ సమకూర్చిన సంగీతం తమిళనాట మారుమోగిపోతుంటే, తెలుగులో కూడా దాదావు అవే బాణీలను మంచిమనసులు చిత్రానికి వాడుకున్నారు.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 15 జూలై 2022

# చైనాలో హాలీవుడ్ సినిమాలపై నిషేధం ఎందుకు?

గత ఏడాది డిసెంబరులో విడుదలైన స్పైడర్‌మ్యాన్ – నో వే హోమ్ సినిమాను సినీ ప్రేమికులు విపరీతంగా ఆరాధించారు. ఈ సినిమా బాక్సాఫీసులో రికార్డులను సాధించి 2 బిలియన్ డాలర్లు (సుమారు రూ. 15 వేల కోట్ల) ఆదాయాన్ని సంపాదించింది. కరోనా ప్రభావంతో దెబ్బ తిన్న సినీ పరిశ్రమకు ఈ సినిమా సాధించిన విజయం కొత్త ఆశను కలిగించింది. కానీ, చైనాలో మాత్రం ఈ సినిమాను నిషేధించారు. చైనా సార్వభౌమత్వాన్ని సవాలు చేసే విధంగా ఉండే వాటినన్నిటినీ చైనా ఇటీవల నిషేధిస్తోంది. కానీ, స్పైడర్ మ్యాన్ సినిమాలో చైనా విలువలను భంగపరిచే విధంగా ఏమీ లేదు. ఈ సినిమాలో కనీసం చైనా ప్రస్తావన కూడా లేదు.

ఈ నేపథ్యంలో చైనాకు హాలీవుడ్‌కు మధ్య ఏమి జరుగుతోందనే ప్రశ్న ఉదయిస్తోంది. చైనాకు వ్యతిరేకంగా జరుగుతున్న దుష్ప్రచారాన్ని నిషేధించడం మాత్రమే కాకుండా వేరే ఎజెండా ఏమన్నా ఉందా? చైనా స్పైడర్‌మ్యాన్ సినిమాను ఎందుకు నిషేధించింది?

1949కి ముందు, చైనా సినీ పరిశ్రమ చాలా చిన్నది. దీని పరిధి ఏవో కొన్ని హాలీవుడ్ సినిమాలు తప్ప చైనాలో నిర్మించే సినిమాలకు మాత్రమే పరిమితమై ఉండేది. కానీ, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ఆవిర్భావం, మావో జెడాంగ్ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో పరిస్థితులు పూర్తిగా మారాయి. 1951 నుంచి చైనాలో హాలీవుడ్, హాంగ్కాంగ్‌లో నిర్మించిన చిత్రాలను పూర్తిగా నిషేధించారు. అప్పట్లో, చైనాలో సినిమాలను చూపించే వాహనాలు దేశవ్యాప్తంగా సంచరించేవి. ఈ సినిమాల్లో చూపించే రైతులు, కార్మికుల కథల ద్వారా కమ్యూనిస్ట్ పార్టీ పట్ల అంకిత భావం గురించి ప్రచారం చేసేవారు. అప్పట్నుంచి మూడు దశాబ్దాల పాటు ఇలాంటి సినిమాలే చైనా సినీ ప్రపంచంలో ఆధిక్యం చూపించాయి. గత 30 ఏళ్లలో చైనాలో ఒకే ఒక్క అమెరికా సినిమాను ప్రదర్శించినట్లు 'చైనాస్ ఎన్కౌంటర్ విత్ గ్లోబల్ హాలీవుడ్' రచయిత వెండీ స్యూ రాశారు. 'సాల్ట్ ఆఫ్ ది ఎర్త్' అనే ఈ సినిమా గురించి ఎవరూ విని ఉండరు. ఇది న్యూ మెక్సికోలోని గనుల్లో పని చేసే కార్మికుల జీవితాల ఆధారంగా తీసిన కథ.

1997లో 3 హాలీవుడ్ సినిమాలు విడుదలయ్యాయి. ఈ సినిమాల కథలు చైనాకు, హాలీవుడ్ విడిపోయేందుకు కారణమయ్యాయి. ఇందులో 'సెవెన్ ఇయర్స్ ఇన్ టిబెట్', 'కున్దున్' ఉన్నాయి. ఈ సినిమాల్లో టిబెట్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా గురించి చర్చ ఉంది. మూడో సినిమా రెడ్ కార్నర్. ఈ సినిమాలో చైనా చట్ట వ్యవస్థలో ఉన్న లోపాలను చూపించారు. ఈ సినిమాలేవీ చైనాలో ప్రదర్శించడానికి అనుమతించలేదు. కానీ, ఈ సినిమా కథలు మాత్రం చైనా ప్రభుత్వానికి ఆగ్రహాన్ని తెప్పించాయి. దీంతో, ఈ సినిమాలను నిర్మించిన మూడు స్టుడియోలను నిషేధించారు. సోనీ, ఎంజీఎం, డిస్నీ లాంటి పెద్ద సంస్థలను నిషేధించడంతో హాలీవుడ్ వెనక్కి వెళ్ళింది. ఆ రోజుల్లో హాలీవుడ్కు చైనా పెద్ద మార్కెట్ కాదు. కానీ, మొదట్నుంచీ చైనా తన వైఖరిని ప్రదర్శిస్తూనే వచ్చింది.

## కమ్యూనిస్ట్ పార్టీతో సంబంధాలు

సంబంధాలు ఉన్నాయని ఆరోపిస్తూ ఈ సినీ నిర్మాతలను హాలీవుడ్ బ్లాక్ లిస్ట్ చేసింది. ఈ సినిమా చైనాలో ప్రదర్శితమవ్వడానికి ఇదే ముఖ్యమైన కారణంగా కనిపిస్తోంది. 1976లో మావో మరణం తర్వాత చైనా సినీ పరిశ్రమలో మలుపులు ఏర్పడ్డాయి. కొన్ని దశాబ్దాల పాటు ప్రభుత్వ ప్రచార సాధనంగా మిగిలిపోయిన సినిమాకు కొంత స్వాతంత్ర్యం లభించింది. కానీ, ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం లేకపోవడంతో, చైనా సినీ పరిశ్రమ నిధుల కొరతతో ఇబ్బంది పడింది. చైనా సినీ పరిశ్రమ తీవ్రమైన కష్టాల్లో ఉంది. చాలా స్టూడియోలు దివాలా తీశాయి. సినిమా థియేటర్కు వెళ్లి సినిమా చూసే ప్రేక్షకులు కూడా తగ్గిపోవడం మొదలయింది అని అక్కడి సినీవర్గాలు వివరించాయి. సినిమాలు నిర్మించేందుకు నిర్మాతల దగ్గర నిధులు లేకపోవడంతో అధికారులు కొత్త సూచనలు చేశారు. హాలీవుడ్‌లో హిట్ సినిమాలను కొనవచ్చని ప్రభుత్వ ఫిల్మ్ బ్యూరోకు సలహా ఇచ్చారు. చైనాలో ప్రజలు కూడా ఈ సినిమాలను ఇష్టపడతారు. ఈ సినిమాలు చూసేందుకు ప్రేక్షకులు థియేటర్ కు వెళితే, ఆదాయం వస్తుంది. ఈ డబ్బుతో, చైనాలో సినిమాలు నిర్మించేందుకు సహాయపడవచ్చు. అప్పటి నుంచి హాలీవుడ్ సినిమాలను చైనాకు తేవడం మొదలయింది. 1994లో హాలీవుడ్‌లో బ్లాక్ బస్టర్ సినిమా 'ది ఫ్యుగిటివ్' ను విడుదల చేశారు. ఇది భార్యను చంపిన ఆరోపణ తప్పని నిరూపించుకునే ఒక భర్త కథ.

ఈ సినిమాలో హ్యారిసన్ ఫోర్డ్, టామీ లీ జోన్స్ ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా చైనా ప్రేక్షకుల పై అద్భుతమైన ప్రభావం చూపించింది. హాలీవుడ్లో హిట్ అయిన సినిమాలు చాలా ఆసక్తికరంగా ఉంటాయని చైనాలో ప్రేక్షకులు భావించారు. యాక్షన్ దృశ్యాలతో నిండిపోయి వేగంగా కదిలే సినిమా వారికి ఆశ్చర్యాన్ని కలిగించింది. ఎందుకంటే, వారికి ప్రపంచ సినిమాతో గత 30 ఏళ్లుగా పరిచయం లేదు.

ఇది చైనాలో ప్రేక్షకులకు మాత్రమే కాకుండా మొత్తం సినీ పరిశ్రమలోనే ఒక కొత్త శకానికి నాంది పలికింది. కానీ, ప్రతీ సంవత్సరం కేవలం 10 హాలీవుడ్ సినిమాలను మాత్రమే స్క్రీన్ చేయాలని చైనా నిర్ణయించింది. ఈ సినిమాల నుంచి వచ్చిన ఆదాయం నుంచి హాలీవుడ్కు 10% లాభం లభించేది. కానీ, చైనాలో ప్రజలకు ఈ సినిమాలు వెలకట్టలేనివి. బాహ్య ప్రపంచాన్ని చూసేందుకు వారు ఉత్సుకతతో ఉండేవారు. కానీ, చైనా పాలనను సవాలు చేయని సినిమాలను మాత్రమే చూపించి ప్రభుత్వం ఆదాయాన్ని పొందాలని భావించేది.




చైనాలో ప్రదర్శించే హాలీవుడ్ సినిమాల సంఖ్య పెరగడం మొదలయింది. 2001లో చైనాలో ప్రదర్శించిన హాలీవుడ్ సినిమాల సంఖ్య 10 నుంచి 20కి పెరిగింది. 2012లో ఈ సంఖ్య 34కి పెరిగింది. చైనా నుంచి వచ్చే హాలీవుడ్ ఆదాయం కూడా 10 నుంచి 25 శాతానికి పెరిగింది. కానీ, కొంత కాలానికి అమెరికన్ సినిమాల పట్ల చైనాలో ఆదరణ తగ్గడం మొదలయింది. దీనికి చాలా కారణాలున్నాయి. ప్రత్యేక ఎఫెక్ట్స్‌తో, భారీ బడ్జెట్ లతో, తారలతో కూడిన సినిమాలను చైనాలోనే సొంతంగా నిర్మించడం మొదలుపెట్టారు.

## నిషేధం, సయోధ్య

1997లో 3 హాలీవుడ్ సినిమాలు విడుదలయ్యాయి. ఈ సినిమాల కథలు చైనాకు, హాలీవుడ్ విడిపోయేందుకు కారణమయ్యాయి. ఇందులో 'సెవెన్ ఇయర్స్ ఇన్ టిబెట్', 'కున్దున్' ఉన్నాయి. ఈ సినిమాల్లో టిబెట్ ఆధ్యాత్మిక నాయకుడు దలైలామా గురించి చర్చ ఉంది. మూడో సినిమా రెడ్ కార్నర్. ఈ సినిమాలో చైనా చట్ట వ్యవస్థలో ఉన్న లోపాలను చూపించారు. ఈ సినిమాలేవీ చైనాలో ప్రదర్శించడానికి అనుమతించలేదు. కానీ, ఈ సినిమా కథలు మాత్రం చైనా ప్రభుత్వానికి ఆగ్రహాన్ని తెప్పించాయి. దీంతో, ఈ సినిమాలను నిర్మించిన మూడు స్టుడియోలను నిషేధించారు. సోనీ, ఎంజీఎం, డిస్నీ లాంటి పెద్ద సంస్థలను నిషేధించడంతో హాలీవుడ్ వెనక్కి వెళ్ళింది. ఆ రోజుల్లో హాలీవుడ్కు చైనా పెద్ద మార్కెట్ కాదు. కానీ, మొదట్నుంచీ చైనా తన వైఖరిని ప్రదర్శిస్తూనే వచ్చింది.

చైనాలో ప్రదర్శించలేని సినిమాలు మాత్రమే కాకుండా ఆ స్టూడియోలలో నిర్మించే అన్ని సినిమాలనూ నిషేధిస్తామని చైనా చెప్పింది. చైనా మొదట్నుంచీ యజమాని ఎవరనేది చెబుతూ వచ్చింది. చైనా మార్కెట్ చిన్నదే అయినప్పటికీ, అమెరికన్ సినీ నిర్మాతలు మాత్రం ఇక్కడున్న వ్యాపారావకాశాలన్నిటినీ పరిశీలించారు. ప్రస్తుతానికి కొంత మంది దిగ్గజాలు మార్కెట్లోకి ప్రవేశించారు.

చైనా నమ్మకాన్ని చూరగొనేందుకు డిస్నీ అధినేత మైఖేల్ ఐస్నర్, మాజీ అమెరికా సెక్రెటరీ ఆఫ్ స్టేట్ హెన్రీ కిస్సింగర్ కలిసి ఒక ప్రణాళికను రూపొందించారు. తిరిగి ఈ మూడు స్టూడియోల తలుపులు చైనా లోని ప్రేక్షకుల కోసం తెరుచుకున్నాయి. కానీ, చైనాలో పరిస్థితి నెమ్మదిగా మారడం మొదలయింది. అదే సమయంలో చైనా వార్తాపత్రికలు హాలీవుడ్ సినిమాలను సమీక్ష చేయడం మొదలుపెట్టాయి. టైటానిక్, స్టార్ వార్స్ లాంటి సినిమాలు చైనాలో విజయవంతమయ్యాయి.

చైనాలో ప్రదర్శించే హాలీవుడ్ సినిమాల సంఖ్య పెరగడం మొదలయింది. 2001లో చైనాలో ప్రదర్శించిన హాలీవుడ్ సినిమాల సంఖ్య 10 నుంచి 20కి పెరిగింది. 2012లో ఈ సంఖ్య 34కి పెరిగింది. చైనా నుంచి వచ్చే హాలీవుడ్ ఆదాయం కూడా 10 నుంచి 25 శాతానికి పెరిగింది. కానీ, కొంత కాలానికి అమెరికన్ సినిమాల పట్ల చైనాలో ఆదరణ తగ్గడం మొదలయింది. దీనికి చాలా కారణాలున్నాయి. ప్రత్యేక ఎఫెక్ట్స్‌తో, భారీ బడ్జెట్ లతో, తారలతో కూడిన సినిమాలను చైనాలోనే సొంతంగా నిర్మించడం మొదలుపెట్టారు. జాకీ చాన్, ఆర్నాల్డ్ స్వాజ్నేగర్ లాంటి నటులు రావడం మొదలుపెట్టారు. హాలీవుడ్ సినిమాలు కూడా ఒకే తరహాలో ఉండటంతో చైనాలో ప్రేక్షకులు సినిమాలను చూసి ముందులా ఆశ్చర్యపోవడం మానేశారు అని స్టాన్లీ అన్నారు. చైనాలో ప్రేక్షకుల ఇష్టాల్లో మార్పులు రావడం మొదలయింది. కానీ, హాలీవుడ్కు చైనాలోని ప్రేక్షకుల కంటే కూడా ఇక్కడ అమలులో ఉన్న సెన్సార్ ఇబ్బందిగా మారింది.

# దేవుడు వెర్సెస్ సైన్స్... మయోన్

గాడ్ వర్సెస్ సైన్స్ నేపథ్యంగా.. ఇళయరాజా మ్యూజిక్, గ్రాఫిక్స్ అదుర్స్ కొండలరావు మ్యూజిక్: మాస్ట్రో ఇళయరాజా బ్యానర్: డబుల్ మీనింగ్ ప్రొడక్షన్స్ రిలీజ్ డేట్: 2022-07-07 మాయోన్ కథ ఏమిటంటే? అర్జున్ (సిబిరాజ్), అంజనా (తన్యా రవిచంద్రన్), దేవరాజ్ (హరీష్ పేరడి) పురావస్తు శాఖలో పనిచేస్తుంటారు. అయితే 5 వేల సంవత్సరాల చరిత్ర కలిగిన మయోన్ ఆలయంలోని సీక్రెట్ గదిలో గుప్త నిధుల గురించి పరిశోధన చేస్తుంటారు. అయితే 6 గంటల తర్వాత ఆలయం తలువులు మూసిన తర్వాత ఆలయంలోకి వెళ్లినవాళ్లు పిచ్చివాళ్లుగా మారిపోతారనే మూఢనమ్మకం ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో అర్జున్, అంజనా తన సహ ఉద్యోగులతో కలిసి సాయంత్రం ఆరు గంటల తర్వాత ఆలయంలోకి వెళ్తారు. బిగ్బాస్ శ్వేతావర్మ ఫెర్ఫార్మెన్స్ ఎలా ఉందంటే? మాయోన్ కథలో ట్విస్టులు ఆలయం తలువులు మూసిన తర్వాత లోనికి వెళ్తే పిచ్చివాళ్లు అవుతారనేది మూఢ నమ్మకమేనా? 5 వేల సంవత్సరాల చరిత్ర గిలిగిన ఆలయంలోకి గంధర్వులు వస్తారా? అలాంటి ఆలయంలో శ్రీకృాఎష్ణ భగవానుడు రాత్ర నిద్రిస్తారా? ఇంతకు ఆలయంలో గుప్త నిధులు ఉన్నాయా? సీక్రెట్ రూంలో గుప్త నిధులపై పరిశోధన చేసిన అర్జున్, అంజనా ఎలాంటి ఫలితం దక్కింది.



ఆరు గంటల తర్వాత లోనికి వెళ్లిన అర్జున్, అంజనాకు ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి? సీక్రెట్ గదిని అర్జున్ బృందం కనుకొన్నారా? గుప్త నిధులు కొట్టేయాలని కుట్ర పన్నిన దేవరాజ్ ప్రయత్నం ఫలించిందా? అనే ప్రశ్నలకు సమాధానమే మాయోన్ సినిమా కథ.

మూవీ ఎలా ఉందంటే? ఆలయ పూజారి చెప్పిన మాటలు పెడచెవిన పెట్టి రాత్రి ఆలయంలో ప్రవేశించిన ఓ యువకుడికి ఎదురైన సంఘటనతో మాయోన్ సినిమా మంచి ఎమోషనల్ నోట్‌తో మొదలవుతుంది. అయితే ఆలయానికి సంబంధించిన చరిత్ర, కృష్ణ భగవానుడి కోసం గంధర్వుల వచ్చి పాటలు పాడుతారనే ఇంట్రెస్టింగ్ ఎలిమెంట్స్ కథ కాస్త నెమ్మదిగా మొదలైనప్పటికీ.. ఆసక్తికరంగా నడిపించడంలో దర్శకుడు కిషోర్ సత్తా చాటాడు. కథలో ట్విస్టులు, ఆసక్తికర అంశాలు సెకండాఫ్లో ఉండటం వల్ల ఫస్టాఫ్ కొంచెం సాగదీసినట్టు ఉంటుంది. అయితే సెకండాఫ్లో దర్శకుడు కథ నడిపిన తీరు.. గ్రాఫిక్ అంశాలు ప్రేక్షకుడిని ఎంగేజ్ చేస్తాయి.






నన్ను ఆదరించారు.. నా కొడుకును దీవించండి.. మయోన్ ప్రీ రిలీజ్ ఈవెంట్లో సత్యరాజ్ ఎమోషనల్ సిబిరాజ్, తన్యా ఫెర్ఫార్మెన్స్ అర్జున్గా సిబిరాజ్ రోల్ కొంత నెగిటివ్ టచ్తో ఆరంభమైనా.. చివర్లో ఇచ్చిన ట్విస్టు బాగుంటుంది. ఫెర్ఫార్మెన్స్ పరంగా సిబిరాజ్ పలికించిన వేరియేషన్స్ ఆకట్టుకొంటాయి. యాక్షన్ సీన్లలో రాణించాడు. అనుభవం నటుడిలా ఎమోషనల్ సీన్లలో నటించాడు. ఇక తన్యా రవిచంద్రన్ క్యారెక్టర్‌ను చెప్పడంలో కొంత ఏదో తడబాటు కనిపిస్తుంది. తన తల్లిదండ్రులు చిన్నప్పుడే వదిలేశారని ఎమోషనల్ పాయింట్ చెప్పినప్పటికీ.. ఆ విషయాన్ని వివరంగా చెప్పలేకపోయారు. కానీ గ్లామర్‌పరంగాను... ఫెర్ఫార్మెన్స్ పరంగాను ఆకట్టుకొన్నారు. దేవరాజ్‌గా హరీష్ పేరడిలో కనిపించే విలనిజాన్ని ఇంకా కాస్త ఇంటెన్సివ్‌గా చూపించి ఉంటే బాగుండేదనిపిస్తుంది. విలనిజం బలంగా పండకపోవడం కొంత సినిమాకు ప్రతికూలంగా మారిందనిపిస్తుంది. పోలీస్ ఆఫీసర్‌గా దర్శకుడు కేఎస్ రవికుమార్, ఇతర పాత్రల్లో రాధారవి, తదితరులు తమ పాత్రల పరిధి మేరకు రాణించారు.

ఇళయరాజా మ్యూజిక్, గ్రాఫిక్స్ అదుర్స్ ఇక సాంకేతిక విభాగాల పనితీరు విషయానికి వస్తే.. మయోన్ సినిమాకు ఇళయరాజా అందించిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ప్రాణంగా మారింది. సందర్భోచితంగా పాటలు బాగున్నాయి. ఇళయరాజా మ్యూజిక్ కథలోని సన్నివేశాలు మరో లెవెల్‌కు తీసుకెళ్లాయి. రాంప్రసాద్ సినిమాటోగ్రఫి బాగుంది. ఇంటెన్స్, ఎమోషనల్ అంశాల కోసం వాడుకొన్న లైటింగ్ బాగుంది. ఎడిటింగ్ విషయానికి వస్తే.. ఇంకాస్త పని ఉందనిపిస్తుంది. ఈ సినిమాకు గ్రాఫికల్ వర్క్ నెక్ట్స లెవెల్ అనిపిస్తుంది. మామిడాల శ్రీనివాస్,అరుణ్ మోజి మాణికం పాటించిన నిర్మాణ విలువలు బాగున్నాయి. పాత్రల కోసం ఎంపిక చేసిన నటీనటుల విషయం సినిమాపై ఉండే వారి అభిరుచికి అద్దం పట్టింది. కథపై ఇంకాస్త దృాఎష్టి పెట్టి ఉంటే మంచి సస్పెన్స్ థ్రిల్లర్ అయి ఉండేదనిపిస్తుంది. ఫైనల్గా ఎలా ఉందంటే? పౌరాణిక అంశాలు, దేవుడు మహిమ వర్సెస్ సైన్స్ అనే కోణంలో మాయోన్ సినిమా కథ సాగుతుంది. అయితే కృష్ణుడితో గంధర్వుల అంశాలు ఆసక్తికరంగా అనిపిస్తాయి. తెలుగు టైటిల్ పెట్టి ఉంటే ప్రేక్షకులకు మరింత కనెక్ట్ అవ్వడానికి అవకాశం ఉండేదనిపిస్తుంది. ఆలయంలో ఎపిసోడ్స్కు అందించిన గ్రాఫిక్స్ చాలా క్వాలిటీతో ఉన్నాయి. గుప్త నిధుల వేట, పౌరాణిక నేపథ్యంతో సాగే కథలను ఇష్టపడే వారికి మయోన్ సినిమా తప్పకుండా నచ్చుతుంది.

ఇళయరాజా సంగీతం, కంప్యూటర్ గ్రాఫిక్ ఈ సినిమాను రిచ్‌గా మార్చింది. మాయోన్ సినిమా అంచనాలకు మించి 270కిపైగా థియేటర్లలో రిలీజ్ చేయడంతో కమర్షియల్‌గా ఈ సినిమా ఏ రేంజ్ హిట్ అనేది త్వరలోనే తెలుస్తుంది. మొత్తానికి గాడ్ వర్సెస్ సైన్స్ నేపథ్యంగా.. ఇళయరాజా మ్యూజిక్, గ్రాఫిక్స్ అదుర్స్ అని చెప్పవచ్చు.

# హారర్ నేపథ్యంలో ఆన్యాస్ ట్యుటోరియల్

ఈ మధ్యకాలంలో తెలుగు హారర్ జానర్ వెలవెలబోతోందనే చెప్పాలి. అడపాదడపా వస్తున్న హారర్ కామెడీలే తప్ప పూర్తిస్థాయిలో నరాలు తెగే ఉత్కంఠ కలిగించే హారర్ సినిమాలు రాలేదనే చెప్పాలి. అయితే ఈ లోటును భర్తీ చేసేందుకు ఆహా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చింది ఆన్యాస్ టుటోరియల్. తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి స్ట్రీమింగ్ కు సిద్ధమైన ఈ వెబ్ సిరీస్ లో రెజీనా, కొత్తగుమ్మ నివేథితా సతీశ్ ప్రధాన పాత్రల్లో నటించారు.

కుటుంబ కలహాల నేపథ్యంలో పెరిగే చిన్నారులు, వాటి పర్యావసానాలు నేపథ్యంలో తెరకెక్కిన ఈ వెబ్ సిరీస్ తొలి ఎపిసోడ్ లు కాస్త స్లో నెరేషన్ తో మొదలైనప్పటికీ క్రమంగా ప్రేక్షకులను భయపెడుతూ, ఆసక్తిని రేకెత్తిస్తూ ముందుకు సాగుతుంది. ప్రేక్షకులను క్రమంగా మూడ్ లోకి తీసుకువెళ్లేందుకు ఫిల్మ్ మేకర్లు చేసిన ప్రయత్నమే ఇదని అర్థమవుతోంది.

క్రమంగా కథలోకి వెళ్లిన దర్శకురాలు... ఒక్కో ఎపిసోడ్ ముందుకు సాగుతున్న కొద్దీ ఆడియన్స్ లో క్యూరియాసిటీని కలిగించారు. కథ ముందుకు సాగుతున్న కొద్దీ, క్యారెక్టర్లు క్రమంగా తమ అసలు స్వరూపాన్ని ప్రేక్షకుల ముందుకు వస్తాయి. మధు, లావణ్య పాత్రలు పోషించిన చైల్డ్ యాక్టర్లు నందితా, దివ్య తో పాటూ, రెజీనా, నివేదితా తమ నటనతో పాత్రలకు ప్రాణం పోశారనే చెప్పాలి. ముఖ్యంగా రెజీనా మధు క్యారెక్టర్ లో ఒదిగిపోయిన తీరు అదిరిపోయింది. అక్క పాత్రలోని కోపం, ప్రేమను చక్కగా బ్యాలెన్స్ గా పోట్రే చేసింది. ఇక తొలి ఎపిసోడ్ లలో నార్మల్ గా కనిపించిన నివేధిత క్రమంలో తనలోని నటిని పరిచయం చేసింది. ముఖ్యంలో లాస్ట్ రెండు ఎపిసోడ్ లలో ఆమె అభినయం చక్కగా కుదిరింది.

సిరీస్ లో ప్రధాన పాత్ర అయిన ఆన్య మేకప్ టుటోరియల్ ఛానల్ కేంద్ర బిందువుగా కథ మొదలవ్వగా అక్కడి నుంచి క్రమంగా కథ ఊపందుకోవడం ప్రారంభిస్తుంది. అయితే దర్శకుడు కేవలం కొన్ని భయానక ఎపిసోడ్ లకే పరిమితం అవ్వకుండా.. లాక్ డౌన్ నేపథ్యంలో జనాల మానసిక స్థితి, మోడువారుతున్న కుటుంబ బంధాలు వాటి పర్యావసానాల ఆధారంగా ఓ చక్కని హారర్ డ్రామా క్రియేట్ చేశాడనే చెప్పాలి.

ఇక కథ విషయానికి వస్తే... మధు, లావణ్య అనే అక్కా చెల్లెళ్ల జీవితాల్లో చోటుచేసుకున్న కొన్ని అనూహ్య సంఘటనల సమాహారమే ఈ సిరీస్. చిన్నతనంలో ఎదురైన గడ్డు పరిస్థితులు వారి మనసులను ఎలా ప్రభావితం చేశాయి, వాటి పర్యావాసాలేమిటి అన్నదే కథ. మధు, లావణ్య చిన్నతనంలోనే తండ్రిని కోల్పోతారు. విధిలేని పరిస్థితుల్లో అప్పటికే ఆర్థిక సమస్యలతో విసిగి వేసారిన తల్లితో పాటూ స్మశానంలోని ఓ ఇంటికి పంచన చేరతారు. అక్కడ లావణ్యకు దెయ్యాల కనిపించడం ప్రారంభిస్తాయి. కానీ, ఆమె మాటలను పట్టించుకునే పరిస్థితిలో తల్లి ఉండదు. అక్క మధు సైతం స్కూలుకు వెళ్లలేకపోతున్నాననే ఫ్రస్ట్రేషన్ లో చెల్లిని తిట్టడం, కొట్టడం ప్రారంభిస్తుంది. ఇది చిన్నారి లావణ్య మనసును తీవ్రంగా కలచివేస్తుంది.

క్రమంగా కథలోకి వెళ్లిన దర్శకురాలు... ఒక్కో ఎపిసోడ్ ముందుకు సాగుతున్న కొద్దీ ఆడియన్స్ లో క్యూరియాసిటీని కలిగించారు. కథ ముందుకు సాగుతున్న కొద్దీ, క్యారెక్టర్లు క్రమంగా తమ అసలు స్వరూపాన్ని ప్రేక్షకుల ముందుకు వస్తాయి.





మధు, లావణ్య పాత్రలు పోషించిన చైల్డ్ యాక్టర్లు నందితా, దివ్య తో పాటూ, రెజీనా, నివేదితా తమ నటనతో పాత్రలకు ప్రాణం పోశారనే చెప్పాలి. ముఖ్యంగా రెజీనా మధు క్యారెక్టర్ లో ఒదిగిపోయిన తీరు అదిరిపోయింది. అక్క పాత్రలోని కోపం, ప్రేమను చక్కగా బ్యాలెన్స్ గా పోట్రే చేసింది. ఇక తొలి ఎపిసోడ్ లలో నార్మల్ గా కనిపించిన నివేధిత క్రమంలో తనలోని నటిని పరిచయం చేసింది. ముఖ్యంలో లాస్ట్ రెండు ఎపిసోడ్ లలో ఆమె అభినయం చక్కగా కుదిరింది. ఇక టెక్నికల్ టీమ్ కు ప్రత్యేకమైన క్రెడిట్ ఇవ్వాల్సిందే. కథకు తగ్గ మూడ్ క్రియేట్ చేయడం టీమ్ సక్సస్ అయింది. ఆర్ట్ డైరెక్టర్లు అభిషేక్ రాఘవ్, తిరుమల, నాగేంద్ర, సౌండ్ డిజైనర్ గౌతమ్ నైర్, మ్యూజిక్ కంపోజర్ అరోల్ కోరెల్లీ, ఎడిటర్ రవితేజ గిరిజాల, సినిమాటోగ్రాఫర్ విజయ్ కె. చక్రవర్తి అద్భుతమైన పనితనంతో ఆకట్టుకున్నారు.

సోషల్ మీడియాకు పెరుగుతున్న క్రేజ్ పలు జీవితాలను, ముఖ్యంగా యువతను ఏ విధంగా ప్రభావితం చేస్తోంది అన్న కోణంలో సౌమ్యా శర్మ రాసుకున్న కథ, స్క్రీన్ ప్లే ప్రేక్షకులకు స్లోగా ఎక్కేస్తుంది అనడంలో సందేహమేలేదు. ఇక పల్లవి గంగిరెడ్డి సిరీస్ ను తెరకెక్కించిన తీరు సాంతం ఉత్కంఠభరితంగా సాగుతుంది. కథను అర్ధాంతరంగా ముగించిన ట్లు అనిపించినప్పటికీ, సీజన్ 2 పై భారీ అంచనాలనే క్రియేట్ చేసింది. మరి, అది కూడా ఇదే రేంజ్ లో ఆకట్టుకుంటుందేమో చూడాలి.



క్రమంగా కథలోకి వెళ్లిన దర్శకురాలు... ఒక్కో ఎపిసోడ్ ముందుకు సాగుతున్న కొద్దీ ఆడియన్స్ లో క్యూరియాసిటీని కలిగించారు. కథ ముందుకు సాగుతున్న కొద్దీ, క్యారెక్టర్లు క్రమంగా తమ అసలు స్వరూపాన్ని ప్రేక్షకుల ముందుకు వస్తాయి. మధు, లావణ్య పాత్రలు పోషించిన చైల్డ్ యాక్టర్లు నందితా, దివ్య తో పాటూ, రెజీనా, నివేదితా తమ నటనతో పాత్రలకు ప్రాణం పోశారనే చెప్పాలి. ముఖ్యంగా రెజీనా మధు క్యారెక్టర్ లో ఒదిగిపోయిన తీరు అదిరిపోయింది. అక్క పాత్రలోని కోపం, ప్రేమను చక్కగా బ్యాలెన్స్ గా పోట్రే చేసింది. ఇక తొలి ఎపిసోడ్ లలో నార్మల్ గా కనిపించిన నివేధిత క్రమంలో తనలోని నటిని పరిచయం చేసింది. ముఖ్యంలో లాస్ట్ రెండు ఎపిసోడ్ లలో ఆమె అభినయం చక్కగా కుదిరింది.

సూర్య చిత్ర
www.suryaa.com
శుక్రవారం 15 జూలై 2022



మాచర్ల నియోజకవర్గం



మై డియర్ భూతం



ఏజంట్



న్యూ మూవీ ఓపెనింగ్



తాప్సీ



వాడెవడు



వాంటెడ్ పండుగాడు




హై ఫై



పూర్ణోదయా క్రియేషన్స్



సాయిపల్లవి

www.suryaa.com cinema@suryaa.com
సినిమా ప్రత్యేక అనుబంధం
సూర్య చిత్ర
ENTERTAINMENT UNLIMITED



శ్రద్ధాకపూర్